


# నవభూమి

## వరంగల్

అనుబంధం

11 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీ టీం

# అవగాహన కార్యక్రమం




**మహబూబాబాద్ ఫిబ్రవరి 10, నవభూమి:** మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై కళాశాల మహిళా సాధికారిక విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 తరపునఅవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యమని,కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించి ఇబ్బంది కలిగించినా, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు.మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 కు సమాచారం అందించాలన్నారు.మొబైల్ ఫోన్లో కొత్తపరిచయాల వలన చాలామంది మోసపోతున్నారని, తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటంలో పడుతున్నారని, చదువుకునే విద్యార్థినిలు ఇన్స్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేస్తూ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.ప్రయాణాలలో మహిళలు, విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా(టి-సేఫ్) ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు. సమాజంలో మహిళలు, బాలికలు పరిచయస్థులతోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ, కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దని, తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని, ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థినిలపై ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేసినా, అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా, మైనర్లు వాహనాలు నడపరాదని, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంతో ముఖ్యమని,ప్రయాణంలో మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపించడం, మహిళలు లేదా బాలికలను మద్యం మత్తులో ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని,అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ పీసీ సుప్రజ యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి, భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జ్యోత్స్న మేడం ఫోక్సో చట్టాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని ,చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వకూడదని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ధైర్యంగా ఉండాలని బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది అరుణ, రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్,అధ్యాపకులు డాక్టర్ వి సాంబశివరావు, బి శ్రీనివాస్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, డాక్టర్ పి యుగేందర్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ పి , ప్రభావతి దేవి, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్, యన్ నరేష్, సంతోష్ ,200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



### కేసముద్రంలో నాలుగు కిలోల గంజాయి పట్టివేత

# ముగ్గురు అరెస్ట్



**మహబూబాబాద్ ఫిబ్రవరి 10, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీసులు అక్రమ గంజాయి రవాణా వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం ఉదయం 11:00 గంటల సమయంలో ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వీరు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది.అనుమానితులను విచారించగా, వారి పేర్లు బానోత్ హరినాధ్ (22) %-% రైల్వే కూలీ, ఇంటికన్నే, కేసముద్రంబీ గుగులోత్ చరణ్ (20) %-% కూలీ, బాల్య తండ, బయ్యారం మండలంబీ లునవత్ ప్రవీణ్ కుమార్ (21) %-% కూలీ, గమ్య తండ, మరిపెడ అని గుర్తించారు. వీరు ఒడిశాలోని నబీన్ ప్రధాన్ అనే వ్యక్తి వద్ద నుంచి రూ. 1 లక్ష విలువైన 4 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, రైలు మార్గం ద్వారా మహబూబాబాద్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి కేసముద్రం వచ్చి వాహనం కోసం ఎదురు చూస్తుండగా, పోలీసులు వారిని పట్టుకున్నారు.ఈ కేసులో ప్రధాన సూత్రధారి నబీన్ ప్రధాన్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని పేర్కొన్నారు. గంజాయి రవాణా కేసును సమర్థవంతంగా ఛేదించినందుకు మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్, పోలీసు సిబ్బంది నరేష్, రామకృష్ణ, చంద్రయ్య, మధు లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు గంజాయి సరఫరా నెట్‌వర్క్‌పై మరింత లోతుగా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.



# జన్మదిన సందర్భంగా మాజీమంత్రి హరీష్ ఆశీర్వాదం తీసుకున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** హైదరాబాద్ లోని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని సోమవారం తన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్న జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. ఈ సందర్భంగా హరీష్ రావు శాలువతో సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గొల్లపల్లి గ్రామంలో.. ట్యాంక్ నీళ్లు రాక ఇబ్బందులు

**మహాముత్తారం ఫిబ్రవరి10 నవభూమి:** మహాముత్తారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వారం రోజుల నుండి ట్యాంక్ నీళ్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గాదం అశోక్, ముగ్గులూరి రాజు, గోగు రవీందర్ మరియు తదిదర గ్రామస్తులు బాధను వ్యక్తం చేశారు. త్రాగునీటికి ప్రైవేటు వ్యక్తుల బోర్ నీళ్లు వాడుకుంటున్నామని వారం రోజుల నుండి ట్యాంక్ నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. మండల ఉన్నతాధికారులు స్పందించి గొల్లపల్లి గ్రామంలో వెంటనే ట్యాంక్ నీళ్లు వచ్చే విధంగా సహకరించాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.



# పాలకుర్తి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు

## మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మదార్

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 09** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల. యశస్వినిరెడ్డితో పాటు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల. ఝాన్సి రాజేందర్ రెడ్డిలను మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. మధార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఎంతో అభినంద నీయమని, పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేయాలని ఆన్నారు.



## దొడ్డి కొమురయ్య జీవితచరిత్ర సినిమా షూటింగ్‌ని

# క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** జిల్లాలోని దేవురుప్పల మండలం కడవెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందిస్తున్న సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పాత్రను ప్రస్తావించారు..దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. 1946 జూలై 4న, కడవెండి గ్రామంలో భూస్వాముల అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికింది. ఈ సినిమా ద్వారా దొడ్డి కొమురయ్య గారి జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి కొత్త తరాలకు చేరువ కానుంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకోవడానికి ఈ చిత్రం ఒక మంచి అవకాశం అని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, చిత్ర యూనిట్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు..

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



## ఎన్టీఆర్ అభిమాన సంఘం

# అడహక్ కమిటీ ఎన్నిక

◆ **తొర్రూరులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి**

**తొర్రూరు, నవభూమి :** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అడహక్ కమిటీని సోమవారం డివిజన్ కేంద్రంలోని కంటయపాలెం రోడ్డులో ఉన్న పాటిమీది గుడి ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడహక్ కమిటీ కన్వీనర్ గా పేర్ల జంపన్న, కో-కన్వీనర్లుగా ధరావతు భీమానాయక్,సముద్రాల సోమన్న, ఎండీ మాలిక్,రామగిరి మురళీధర్, మంగళ పెల్లి ఆశయ్య, వీ.రమేష్,పల్లె ఏకాంతం,కొయ్యడ సాంబశివ గౌడ్, గౌరవ సలహాదారులుగా దొనికెన కుమారస్వామి,పోతురాజు యాకేందర్,తుర్పాటి చిన్న అంజయ్య,ఎన్నమనేని శ్రీనివాస్ రావు,అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,పేర్ల ఉప్పలయ్య,భాస్కర్,కమిటీ సభ్యులుగా మోటం శీను, నర్కుటి పుల్లయ్య,పస్తం ఉప్పలయ్య,పేర్ల సమ్మయ్య,గాదేగాని వెంకన్న, మానగాని అరుణ్ కుమార్, పత్తి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ పేర్ల జంపన్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేసిన మహోన్నత,పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి తెలుగు జాతిని గర్వించే విధంగా కృషిచేసిన



మహానీయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం కోసం అడహక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రాజకీయ పార్టీలు,కులాల, మతాలకు అతీతంగా పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని అలవరుచుకోవాలి

◆ **ఆధ్యాత్మిక చింతనతోనే సమాజం సన్మార్గం**

**తొర్రూరు, నవభూమి :** ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని అలవరుచుకుంటే ఆధ్యాత్మిక చింతనతో సమాజం సన్మార్గంలో నడుస్తుందని జగద్గురు గీతాశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో నెలకొల్పిన జగద్గురు గీత ఆశ్రమ 20వ వార్షికోత్సవంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వార్షికోత్సవంలో భాగంగా చీరాలకు చెందిన ప్రణవానంద స్వామి, కోరుట్లకు చెందిన జగదీశ్వర్ ఆనందగిరి స్వామి, సూర్య ప్రకాశానంద స్వామి, ప్రశాంత నందగిరి స్వామి లు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా జ్ఞానచైతన్యానంద స్వామి మాట్లాడుతూ నిత్య భగవన్నామ స్మరణతో మనిషికి ఆరోగ్యం, ఆనందం, జీవిత పరమార్థం దొరుకుతుందని తెలిపారు. దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన ఒక భాగమని, ఆధ్యాత్మికత, క్రమశిక్షణ నిజాయితీగా జీవించడానికి అలవాటును నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు గురిజాల సోమిరెడ్డి, ప్రతి కంఠం వెంకటేశ్వర రాజు, బోయిన రవీందర్, చిత్తలూరి సతీష్, పబ్బోజు వెంకటాచారి, వెంకటేశ్వర్లు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## మొద్గుల గూడెం పాఠశాల ఐదుగురు విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 8 నవభూమి:** కురవి మండలం,మొద్గుల గూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గౌరవప్రదమైన గుర్తింపు లభించింది. 2025 ఫిబ్రవరి 8న విడుదలైన జాతీయ స్థాయి నేషనల్ మీన్స్–కమ్–మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ఎస్) ఫలితాల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించారు. అర్హత సాధించిన ఈ ప్రతిభావంతులైన విద్యార్థులు సి. హెచ్. ప్రణతి, టి. సహాన్, కె. సుధీర్, ఆర్. పల్లవి, బి. సోనియాలకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ?12,000 ఆర్థిక సహాయం అందనుంది.విద్యార్థుల ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి , ఉపాధ్యాయులు బాలాస్టీ రమేష్ ,శ్రీరాములు, లత, సలీమ్, ఇందిరా, దీపికా, వీరన్న, రజిత, భాగ్యలక్ష్మి, విష్ణు, టి. రమేష్, బి. రమేష్, వెంకన్న, లక్ష్మి, సునీల్, అనిత రాణి, వీరయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,ఈ స్కాలర్‌షిప్ పేద కుటుంబాల నుండి వచ్చే ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యను కొనసాగించేందుకు గొప్ప అవకాశమని అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో రాజేంద్ర చారి కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో సోమవారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, బానోత్ మహేందర్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పిజికల్ సైన్స్ ప్రతిభ పరీక్షలో గిరిజన గురుకుల విద్యార్థులు



**కాటారం,ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ ప్రతిభ పరీక్షలో కాటారం గురుకుల మణి రత్నాలు వారి ప్రతిభను చాటుకుని ఒక వెలుగు వెలిసారు.సోమవారం రోజు జయశంకర్ భూపాలపల్లి కేంద్రం లోని జడ్పిహెచ్ఎస్ లో జరిగిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ ప్రతిభ పరీక్షలో కాటారం గిరిజన గురుకుల కళాశాల బాలుర విద్యార్థులు అయిన ఎన్.మణిదీప్ 10 వ తరగతి ప్రథమ స్థానం,కె.అభిరాఘవ కళ్యాణ్ 10 వ తరగతి తృతీయ స్థానంలో నిలిచి జయశంకర్ జిల్లా విద్యా అధికారి డి.రాజేందర్ గారి చేతుల మీదుగా బహుమతులు ప్రశంసాపత్రం అందు కున్నారు.వీరిరువురు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారు అని తెలియ చేసారు.వీరిని జయశంకర్ జిల్లా డిసిఓ,కళాశాల ప్రిన్సిపల్ ఎచ్. రాజేందర్,వైస్ ప్రిన్సిపాల్ మాధవి,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపక ఉపాధ్యాయ బృందం పీడీ,పిఈటి,కోచ్,విద్యార్థుల విజయానికి కారణం అయిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కలిసి కొండ రాజయ్య ను,విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.

### శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన జాతర

# భక్తులకు విస్తృత ఏర్పాట్లు



జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని ఈనెల 25నుండి మార్చి1వతేదీ వరకు పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపడతామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచుతామని, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు చేస్తామని,పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని కలెక్టర్ తెలిపారు.మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఈనెల 25నుండి మార్చి 1వ తేదీ వరకు పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర నిర్వహిస్తున్నందున డిసిపి రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్లతో కలసి ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు.వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఎలక్షన్ కోడ్ను దృష్టిలో ఉంచుకొని జాతరలో ప్రచారాల కొరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ముందస్తుగా తెలియజేశారు.జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని,అవసరమైతే జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ బస్సు డిపోల నుండి అదనంగా బస్సులను వేయాలన్నారు.పోలీస్ శాఖ గుర్తించిన ఐదు పార్కింగ్ ప్రదేశాలలో ప్రైవేట్ వాహనాలను నిలుపుదల చేయించాలని అందుకు భక్తులు సహకరించాలన్నారు.ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఘాట్ రూట్ లో త్రాగునీరు ఇబ్బందులు కలగరాదన్నారు.జాతర కొచ్చే భక్తులు వాహనాల వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ లిమిట్ సూచికలు ఏర్పాటుచేయాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జాతరకు సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లపై భక్తులు తరలి రానున్నందున పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉచితంగా వైద్యం అందించాలన్నారు.జాతర నిర్వహిస్తున్న వారం రోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఉత్సవ నిర్వహణ అధికారులు ఈనెల 22వ తేదీన మరొకసారి సమావేశం కావాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మహాశివరాత్రి జాతర ఉత్సవాల నిర్వహణ కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమన్వయ సమావేశంలో జాతర నిర్వహణ నోడల్ అధికారి ఆర్డీవో వెంకన్న, డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, డిపిఓ స్వరూప, పోలీస్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ అధికారులు, తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జీవితాన్ని రూపొందిస్తున్న సినిమాను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** జిల్లాలోని దేవురుప్పల మండలం కడవెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందిస్తున్న సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామీడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్లాప్ కొడుతూ షూటింగ్‌ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాటంలో చేసిన పాత్రను ప్రస్తావించారు.దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్రను పోషించారనితెలిపారు.1946జూలై 4న, కడవెండి గ్రామంలో భూస్వాముల అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన ప్రాణాలను కోల్పోయారని,.ఈసంఘటన తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని తెలిపారు.ఈసినిమాతో దొడ్డి కొమురయ్య జీవితం, పోరాట స్ఫూర్తి కొత్త తరాలకు చేరువ కానుందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకోవడానికి ఈచిత్రం ఒక మంచి అవకాశమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ సీనియర్నాయకులు, యువజననాయకులు, మహిళలు, చిత్ర యూనిట్ సభ్యులు, పాల్గొన్నారు..



## మన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే

### మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 10** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు సోమవారం ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీసమావేశంలోమాజీఉపముఖ్యమంత్రి శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫిబ్రవరి 4వతేదీన అసెంబ్లీసాక్షిగా జరిగిన కులగనన ఎస్సీ వర్గీకరణ జరిగిన విధానంపై గ్రామాల్లో అనుసరించిన విధి విధానాలపై తెలిపారు. గ్రామాలలోయువజన విభాగాన్ని బలోపేతం చేయవలసిందిగా కోరగా రానున్న రెండు వారాలలో పార్టీ యువజన గ్రామ కమిటీలు, సోషల్ మీడియా కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో లింగాల ఘనపూర్ మాజీ జడ్పీటిసి సభ్యులు గుడి..వంశీధర్ రెడ్డి మండలానికి సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ వైస్ ఛైర్మన్ కొల్లూరి శివ కుమార్, మండల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తాపీ మేస్త్రి సంఘం డివిజన్ అధ్యక్షునిగా హరిప్రసాద్



**తొర్రూరు, నవభూమి :** సగర తాపీ మేస్త్రి కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్ ఎన్నికయ్యారు. డివిజన్ కేంద్రంలోని 14 వ వార్డులో ఉన్న సంఘ కార్యాలయంలో సోమవారం సగర తాపీ మేస్త్రి సంఘం డివిజన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ అధ్యక్ష పదవికి మార్క సాంబయ్య, సోమ హరిప్రసాద్ లు పోటీ చేయగా సాంబయ్య పై హరిప్రసాద్ గెలుపొందారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నూతన అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు హరిప్రసాద్ ను కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ సాంబయ్య, వేముల వెంకన్న,దుంపల సమ్మయ్య,గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న వలసల పర్వం


### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**తొర్రూరు,నవభూమి :** మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరారు. సోమవారం పర్వతగిరిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర అసంతృప్తితోనే బీఆర్ఎస్ పార్టీలో చేరామని ఉద్యమ నాయకులు వేల్పుల వెంకన్న, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి నర్రా జంపయ్య, యువ కాంగ్రెస్ నాయకులు ఎండి.పాషా, అబ్బనపూరి వీరచారి అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి పాలనపై అవగాహన లేకపోవడంతో గత పదేండ్లు అభివృద్ధిలో ముందున్న రాష్ట్రం నేడు వెనుకబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

### విద్యార్థులు విధిగా ప్రతిరోజు ధ్యానం చేయాలి



**మహాముత్తారం ఫిబ్రవరి10 నవభూమి:** మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థులకు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ధ్యానం క్లాస్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవడంతోపాటు జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలరని మండల సొసైటీ నిర్వాహకులు గంధం రాజేష్ తెలిపారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని విద్యార్థులు ప్రతిరోజు ధ్యానాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. విద్యార్థుల అంతర్గత శక్తిని వెలికి తీయడంలో ధ్యానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ధ్యానం అంటే మానసిక ప్రశాంతత మాత్రమే కాదని అది సర్వరోగ నివారిని అన్నారు. ధ్యానం మానవుడి దైనందిన జీవితంలో ఒక భాగం కావాలన్నారు. మనసు ఆందోళనగా ఉన్నప్పుడు ధ్యానం ఎప్పుడైనా ఎక్కడైనా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి నాయక్, కాళేశ్వరం టీవీ రిపోర్టర్ తోటకృష్ణ,చిదం రవీందర్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్

# పార్టీని గెలిపించుకోవాలి





**తొర్రూరు, నవభూమి :** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు, మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి మండలంలోని వెంకటాపురం, దుబ్బ తండా, కంఠాయపాలెం గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు, మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిక మెజార్టీతో గెలవబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయినా ఇంతవరకు ఎలాంటి హామీలు నెరవేర్చలేదని వారి హామీల అమలు వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో తొర్రూరు బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఈనెపల్లి శ్రీను, కంఠాయపాలెం గ్రామ పార్టీ ఇన్చార్జ్ మహంకాళి భూపతి, మండల పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి మల్లేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గోసంగి భాస్కర్, మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల ఉపేందర్, లక్కిడి శ్రీధర్ రెడ్డి, దుబ్బ తండా ఇంచార్జ్ ధరావత్ జైసింగ్, రాయిశెట్టి వెంకన్న, వెంకటాపురం, దుబ్బ తండ గ్రామాల మాజీ సర్పంచులు శీలం లింగన్న గౌడ్, జాటోత్ విజయ్ కుమార్, శీలం వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బొలగాని శ్రీనివాస్, నాయకులు ధరావత్ రవీందర్, కిషన్ నాయక్, పోరెడ్డి వీరారెడ్డి, పల్లె యాకన్న, డాక్టర్ రాగి జగదీశ్వర్, సంధిరి రామచంద్రు, నిమ్మల ముతయ్య, పోతార్ల కృష్ణ, మాచర్ల ఏకాంబరం, ఇమాన్ సాబ్, ఎస్.కే. మైబెల్లి, ఎస్.కే. జానీ, ఆవుల చేరాలు, పేరబోయిన ప్రభాకర్, గోనె శ్రీను, గుండ ప్రభాకర్, మధుగాని కుమార్, సిరిపాటి శ్రీను, సిరిపాటి ముఖేష్, బొమ్మర వినోద్, బాల్య ప్రశాంత్, బానోత్ భాస్కర్, బానోత్ కోటి, బొల్లికొండ నాగరాజు, పల్లె నరేందర్, దేశ బోయిన ప్రదీప్, గడ్డం రామ్మూర్తి, వెలిశాల సుధాకర్, కావటి కుమార్, మచ్చ మురళి, మచ్చ సంపత్, బొల్లికొండ సంపత్, సలీం, గడ్డం సృష్టి, గారగాని రాంబాబు, బోలగాని మల్లేష్, గుండాల యాదయ్య, గుండాల రంజిత్, ప్రసాద్, బాలు, రమేష్, పూలియా, వెంకన్న, నరసింహ, గ్రామాల పార్టీ నాయకులు, తొర్రూరు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు యర్రం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిల్ల పంపిణీ



**మహాముత్తారం ఫిబ్రవరి10 నవభూమి:** భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పోలారం,అంకుశాపూర్ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ.. స్ట్రీట్ సోషల్ సర్వీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులకు సైకిల్ అందజేయడం అభినందనీయం అన్నారు. కరోనా సమయం లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి స్ట్రీట్ సోషల్ సర్వీస్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా కలలను నిజం చేసే విధంగా హైదరాబాద్ కు చెందిన స్ట్రీట్ సోషల్ సర్వీసెస్ ఉపాధ్యక్షులు ముంజేశ్వరి కళ్యాణ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైకిల్ ధరలో సగం ఖర్చు భరించి సైకిల్లు అందజేయడానికి ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి, జీ .సుధాకర్రెడ్డి ,వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.

### పాలకుర్తి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా

# కలిసిన మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు

◆ **మాజీజడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్**



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల.యశస్విని రెడ్డితో పాటు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల.ఝాన్సి రాజేందర్ రెడ్డిలను మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ మదార్ మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందజేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వారి సమక్షంలో కండువాను కప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో.చేరడం ఎంతో అభిన%శీ%ధనీయమని పార్టీని బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# విరాళాల ద్వారా ప్రమాద బాధితునికి చేయూత

## రోడ్డు ప్రమాదంలో కాళ్ళు కోల్పోయిన బాదితునికి 1,55,000/- విరాళాలు



**కాటారం,ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో సబ్ స్టేషన్ పల్లికి చెందిన తోట రవి కీ ఇసుక లారీ డీ కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా, చికిత్సలో భాగంగా అతని రెండు కాళ్లు తొలగించడం జరిగింది. బాధితుడు నిరుపేద కావడంతో ఆర్థిక సహాయం చేయడం కోసం చీమల రాజు మానవతా దృక్పథంతో ఆలోచించి ముందుకు వచ్చి తన మిత్రుల బృందంతో సోషల్ మీడియా ద్వారా పిలుపు ఇవ్వడంతో కాటారం మండల పరిసర ప్రాంత గ్రామాలలో వ్యాపారస్తులు, ప్రజలు,రాజకీయ నాయకులు, మిత్రుల ద్వారా విరాళాలు సేకరించారు.సేకరించిన విరాళాలు అక్షరాల 1,55,000/-( లక్ష యాభై ఐదు వేల రూపాయలు) జమ చేసి బాధితుడు తోట రవి తల్లి రాధమ్మ,అతని కుమారుడు జయకృష్ణ కు సోమవారం రోజున అందజేశారు.ఈ విరాళాలు సేకరించిన వారిలో చీమల రాజు మిత్ర బృందం పెండ్యాల రంజిత్ కుమార్, మాచర్ల రాజేందర్,తోట రాజేష్,ఆత్మకూరి కుమార్ యాదవ్,దబ్బేట మహేష్,చీమల శ్రీను తదితరులు ఉన్నారు. విరాళాల ద్వారా జమ చేసినా డబ్బులను నగదు రూపంలో సోమవారం రోజు మధ్యాహ్నం ప్రమాద బాధితుడు తోట రవి కుటుంబ సభ్యులకు అంద జేశారు.ఈ కార్యక్రమంలో జనగామ కరుణాకర్ రావు,బచ్చు ప్రకాష్,చీమల రాజయ్య,అమీర్ ఖాన్,తోట సతీష్,,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గొంతెమ్మ గుట్ట జాతర

**కాటారం,ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రతాపగిరి గ్రామ పంచాయతీ లోని గొంతెమ్మ గుట్ట పైన ఆది,సోమ వారాల్లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న గొంతెమ్మ గుట్ట మీద జాతర సోమవారం సాయంత్రంతో వైభవంగా ముగిసింది. ఆది,సోమ వారాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ మండలాల నుండి,వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి బోనాల జాతర ను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.శివశత్తుల పూనకాల తో,లక్ష్మీ దేవర విన్యాసాలతో ,ఒగ్గు కళాకారుల నృత్యాలతో దేవాలయ ప్రాంగణం అంతా సందడి గా మారింది. గ్రామస్తులు ఉదయం నుండే స్వామి వారి వద్దకు చేరుకుని ఆలయ ప్రాంగణంలో రకరకాల రంగులతో ముగ్గులతో చూడ ముచ్చట గా పట్నాలు వేశారు.లక్ష్మీ దేవర విన్యాసాలతో ఆలయం చుట్టూ శివశత్తుల పూనకాలతో ప్రదక్షిణలు చేస్తూ స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయ వంతం చేసి నందుకు దేవాలయ కమిటి ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసారు.ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా కాటారం పోలీస్ లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటుగా గ్రామ ప్రజలు,భక్తులు,అధికారులు,అధిక మొత్తంలో మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇనుగుర్తి విద్యార్థి వర్ధోలు కార్తీక్‌కు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్



**మహబూబాబాబాద్ ఫిబ్రవరి 10, నవభూమి:** ఇనుగుర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వర్ధోలు కార్తీక్ ప్రతిభను చాటాడు. 2025 ఫిబ్రవరి 8న విడుదలైన జాతీయ స్థాయి నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ఎస్) ఫలితాల్లో అర్హత సాధించి తన కుటుంబానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ ప్రతిష్ఠాత్మక స్కాలర్‌షిప్ ద్వారా వర్ధోలు కార్తీక్ కు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ?12,000 ఆర్థిక సహాయం అందనుంది.వర్ధోలు కార్తీక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపరాణి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్తీక్‌కు లభించిన ఈ స్కాలర్‌షిప్ అతని కృషికి మంచి గుర్తింపు. ఇది మా పాఠశాలకు గర్వకారణమని, విద్యార్థులు చదువులో మెరుగై, ఉన్నత స్థాయికి ఎదగాలని, మిగతా విద్యార్థులు కూడా కార్తీక్‌ను ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.కార్తీక్‌ను తల్లిదండ్రులు సంతోషంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా కుమారుడు విద్యలో ఇంతటి ఘనత సాధించడం గర్వంగా ఉందని, ఇలాంటి అవకాశాలు మరెంతో మంది విద్యార్థులకు అందేలా ప్రోత్సహించాలని తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్తీక్‌ను అభినందిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇది గొప్ప అవకాశమని, మిగతా విద్యార్థులు కూడా ఇదే మార్గంలో కృషి చేయాలని సూచించారు.

# పలు బాధిత కుటుంబాలను పర్యామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో ఆదివారం రోజున సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల కాలంలో అనారోగ్యాలతో మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి,నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వివరాల్లోకి వెళితే ధన్వాడ గ్రామానికి చెందిన ఆలయ అర్చకులు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ తండ్రి రాంభట్ల సత్యనారాయణ మృతి చెందగా వారి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు.అలాగే కాటారం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్కే.సబ్దార్, నారమల్ల కిష్టయ్య,కడారి దుర్గయ్య లు ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపాడు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## ప్రతి విద్యార్థినికి10వ తరగతిలో పదికి పది రావాలి

## వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 10** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనం అందించాలని,పదవ తరగతిలో పదికి పది మార్కులను సాధించే.విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.సోమవారం జిల్లాలోని పాలకుర్తి మండలంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా కలెక్టర్ విద్యార్థినీలతో కలస మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటున్నదా?, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగితెలుసుకున్నారు.పరీక్షలు సమయం సమీపిస్తున్నందున విద్యార్థినులదరూ తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.స్టడీ మెటీరియల్ అందిస్తామని, ఛాలెంజింగ్గా చదవాలన్నారు. పట్టుదలతో పదికి పది మార్కులను సాధించాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డిఓ వెంకన్న , తాసిల్దార్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# స్కూల్స్, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి

## జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి

**మహబూబాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి:**సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ అధ్యక్షతన రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, ఆర్ బి ఎస్ కే రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం జిల్లాలోని స్కూల్స్, అంగన్వాడి సెంటర్లలో పిల్లలందరినీ స్క్రీనింగ్ చేసి జిల్లాలో గల డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి పంపించి వారికి చికిత్స అందించాలని, అదేవిధంగా డైక్ సెంటర్లో ఫిజియోథెరపిస్ట్ దంత వైద్య నిపుణులు , సైక్రియాట్రిస్ట్, సోషల్ వర్కర్, వినికిడి సంబంధించిన నిపుణులు, పిల్లలందరికీ వైద్య సేవలు అందించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిఫరల్ అయిన కేసులు అన్నింటిని విధిగా సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కే వి రాజు, గీత, శారద ఆర్బిఎస్కే సిబ్బంది, డి ఈ ఐ సిబ్బంది పాల్గొన్నారు.



